
నేటి దినపత్రిక
# సూర్య
ఆదివారం
29 అక్టోబర్
2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు




# కలెక్టర్ సార్..
# మీరు సూపర్



నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లాకు తొలి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించి శివ శంకర్ వినూత్నంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ జనాదరణ పొందుతున్నారు. సామాజిక స్పృహ, కమిట్మెంట్ ఉన్న వ్యక్తి జిల్లా కలెక్టర్ గా ఉంటే బాధితులకి ఏ విధంగా న్యాయం చేయవచ్చునో చేసి చూపిస్తున్నారు.
- నరసరావుపేట మేజర్‌న్యూస్



- సంచలనంగా వినూత్న కార్యక్రమాలు
- రాజకీయ ఒత్తిళ్లు పట్టించుకోరు
- కర్తవ్యదీక్షకు బద్ధుడు
- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించటమే లక్ష్యం
- పల్నాడు జిల్లాలో కలెక్టర్ శివ శంకర్ మార్క్

5 లో



## వాల్మీకి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

**గుంటూరు, మేజర్ న్యూస్**

ఆది కవి, రామాయణ మహాకావ్య రచయిత మహర్షి వాల్మీకి జయంతి పురస్కరించుకొని శనివారం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, రాష్ట్ర కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ మండేపూడి పురుషోత్తంతో కలసి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మిగతా 3వ పేజీలో

### నేడు గుంటూరులో నూర్ భాషా ముస్లిం

## ఆత్మీయ సదస్సు

**గుంటూరు, మేజర్ న్యూస్**

గుంటూరు నగరంలోని పొన్నూరు రోడ్డు నందు గల ఆంధ్ర ముస్లిం కళాశాల నందు నూర్ బాషా ముస్లిం ఐక్య వేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నలి లిరాష్ట్ర వ్యాప్త నూర్ బాషా ముస్లిం ఆత్మీయ సదస్సు(దూదేకుల ముస్లిం) కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను నూర్ బాషా ఐక్య వేదిక సభ్యులతో,స్థానిక ప్రజా ప్రతినిధులతో మరియు నగర పాలక సంస్థ అధికారులతో కలిసి పర్యటించి,సమావేశానికి సంబంధించి పారిశుద్ధ్యం,త్రాగునీరు,ఫాగింగ్ వంటి మౌలిక మిగతా 3వ పేజీలో





## సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టండి

### మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లను వెంటనే పూర్తి చేయాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో మొదటి విడత కార్యక్రమంలో 24 మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్ల (ఎంపిఎఫ్సీ) నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందని , అలాగే రెండవ విడతలో లక్ష్యంగా పెట్టుకున్న 29 గోడౌన్ల నిర్మాణాలకు అవసరమైన స్థలాలకు 25 స్థలాలను గుర్తించడం జరిగిందని మిగిలిన 4 గోడౌన్ల నిర్మాణాలకు అవసరమైన స్థలాలను త్వరలో గుర్తించి పనులు ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్. జవహర్ రెడ్డికి తెలిపారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్.జవహర్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రెవెన్యూకు సంబంధించి రీసర్వే, జాతీయ రహదారులకు మిగతా 3వ పేజీలో

## పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా నేర విభాగం ఏఎస్పీ శ్రీనివాసరావు, ఏ అర్ అదనపు ఎస్పీ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రామాయణ రూపకర్త వాల్మీకి ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఆర్ ఐలు థామస్ రెడ్డి, రమేష్ కృష్ణ న్, రాజారావు, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ.26.5 లక్షల విలువైన సెల్ ఫోన్లు రికవరీ : ఏఎస్పీ సుప్రజ



గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లాలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు సంబంధించి ఫోన్ల రికవరీ కొనసాగుతోంది. శనివారం సెల్ ఫోన్ల రికవరీ నోడల్ అధికారిని, అడ్మిన్ ఏఎస్పీ సుప్రజ సెల్ ఫోన్లు పోగొట్టుకున్న 106 మంది బాధితులకు సుమారు రూ.26.5 లక్షల విలువైన ఫోన్లను రికవరీ చేసి అందజేశారు. సెల్ ఫోన్స్ పోగొట్టుకున్న బాధితులు 8688831574 ఫోన్ చేసి వివరాలు అందించాలని, ఎలాంటి ఎఫ్ఐఆర్ లేకుండా ఫోన్ రికవరీ చేసి అందిస్తామని సుప్రజ సూచించారు. సందర్భంగా బాధితులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల సంస్కరణలో యువతకు ప్రాధాన్యత




తుళ్లూరు మేజర్ న్యూస్ : ఎన్నికలలో భారతదేశ యొక్క యువతకు సాధికారత అనే అంశంపై విఐటి ఏపీ విశ్వవిద్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జయప్రకాష్ నారాయణ విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో విఐటి-ఏపి స్కూల్ ఆఫ్ లా మరి యు ఎలక్టోరల్ క్లబ్ సమన్వయంతో "భారతదేశంలో ఎన్నికల సంస్కరణలు : ఓటింగ్ ద్వారా యువతకు సాధికారత" అనే అంశంపై శనివారం నిర్వహించారు. ఈ సెషన్‌కు వక్తగా డా ఎం ఎన్. జయప్రకాష్ నారాయణ (మాజీ ఐఏఎస్ అధికారి, మాజీ ఎమ్మెల్యే మరియు సామాజిక కార్యకర్త) హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నికల సంస్కరణలు గురించి, ఎన్నికలలో యువత యొక్క ప్రాధాన్యత గురించి తెలియచేసారు. ఎన్నికల విధానాలపై అవగాహన పెంచుకోవడానికి ఈ అతిథి ఉపన్యాసం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. చివరిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చేసారు. ఈ కార్యక్ర మంలో డా ఎం ఎస్.వి. కోట రెడ్డి(వైస్-ఛాన్సలర్, విఐటి -ఏపి విశ్వవిద్యాల యం), డా. జగదీష్ చంద్ర ముదిగంటి (రిజిస్ట్రార్, విఐటి -ఏపి విశ్వవిద్యాల యం), డా. బెనర్జీ చక్క (డీన్, స్కూల్ ఆఫ్ లా), ప్రొఫెసర్. కీర్తిక సాహు (ఫాకల్టీ కోఆర్డినేటర్ ), విద్యార్థుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలి : కత్తెర



తాడికొండ మేజర్ న్యూస్: రానున్న ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ సూచించారు శనివారం ఆయన తన కార్యాలయంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు జె సి ఎస్ కన్వీనర్లు ఎన్నికల మండల కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహిం చారు ఈ సందర్భంగా కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల కోసం నవరత్నాలే కాక ఇంకా అనేక పథకాలు చేపట్టిందని వాటిని ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులు పై ఉందన్నారు ప్రతి గడపకు సంక్షేమ అభివృద్ధి గురించి వివరించాలని సూచించారు జగనన్న ఆరోగ్య సురక్ష జగనన్న సురక్ష పేదలకు ఇస్తున్న సంక్షేమం విద్య వైద్యం వ్యవసాయంకు ప్రభుత్వం చేయూతనిస్తున్న విష యాలను సచివాలయాల నిర్మాణాలు ఆర్బికే లా ఏర్పాటు ఇంకా పలు విషయాలను క్షుణ్ణంగా ప్రజలకు వివరించి ఎన్నికలకు సిద్ధం చేయాలని కోరారు ప్రతి కార్యకర్తను చైతన్యవంతులను చేసి ప్రజలకు వివరించే బాధ్యతను తీసుకోవాలని కోరారు అధి నాయకుడు జగన్మోహన్ రెడ్డి సైతం అలుపెరగక ప్రజల మధ్యలో ఉంటున్నారని ఆ విషయాలను కూడా ప్రజలకు వివరించాలని చెప్పారు అదే విధంగా క్షేత్రస్థాయిలో అందిస్తున్న సంక్షేమం అభివృద్ధి తదితర విషయాలను వివరి ంచాలని కోరారు సమావేశంలో జిల్లా జె సి ఎస్ కన్వీనర్ నియోజకవర్గంలోని నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు నాలుగు మండలాల జెసిఎస్ కన్వీనర్లు ఎన్నికల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# రెడ్డీస్ కిచెన్ 19వ బ్రాంచ్ గుంటూరులో ప్రారంభం

గుంటూరు మేజర్ న్యూస్ : గుంటూరు అమరావతి రోడ్డు లోని ఆలా హాస్పటల్ ఎదురుగా రెడ్డీస్ కిచెన్ 19వ బ్రాంచి ప్రారంభమైంది. శ్రీ సాయి రెడ్డి గ్రూప్స్ వారి రెడ్డీస్ కిచెన్ 19వ బ్రాంచ్ ఈనెల 26వ తేదీన అత్యంత ఘనంగా ప్రారంభ వేడుక లను జరుపుకుంది.. ప్రారంభ ఆఫర్ కింద వినియోగదారులకు 49 రూపాయలకే బిరియాని అవకాశాన్ని దాదాపు పదివేల మంది వరకు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఏ ఫుడ్ ఐటమ్ అయినా 88 రూపాయలకే ఇక్కడ అందు బాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. చైనీస్ స్టార్టర్స్ , ఫుల్ మిల్స్, బిర్యానీ, సూప్స్, ఫ్రెష్ జ్యూస్, తదితర ఫుడ్ ఐటమ్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రెడ్డీస్ గ్రూప్స్ అధినేత రాజేశ్ రెడ్డి ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వినియోగదారులకు సంతృ ప్తికరమైన మంచి ఫుడ్ ను అందించడమే మా రెడ్డిస్ కిచెన్ లక్ష్యమని పేర్కొన్నారు. గుంటూరులో నూతనంగా బ్రాంచి ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని గుంటూరు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజేష్ రెడ్డి కోరారు.




# రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో దొంగల ముఠా రానుంది : కత్తెర



తాడికొండ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో దొంగల ముఠా రానుందని వారిని అడ్డు కోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని తాడికొండ నియోజకవర్గం సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ చెప్పారు ఫిరంగిపురం మండలం అమీనాబాద్‌లో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఆయన పాల్గొని మాట్లాడారు ఏనాడైనా ప్రజల కోసం ఒక్కరోజైనా ప్రజల సమస్య లు పరిష్కరించడానికి తెలుగుదేశం జనసేన పార్టీ వారు వచ్చారా అని ప్రశ్నించారు ఎన్నికల సమీపి స్తున్న నేపథ్యంలో వారు ఒక ముఠాగా ఏర్పడి ప్రజలను మభ్యపెట్టడానికి వస్తారని తెలిపారు అయితే సింహం సింగిల్గా వస్తుంది పందులు గుంపులుగా వస్తాయని ఆ సింహమే జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు ఎంతమంది గుంపులుగా వచ్చినా జగన్ మోహన్ రెడ్డిని ఏమీ చేయలేరని ఆయన గెలుపును ఎవరు అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు క్రమశిక్షణ దమ్ము ధైర్యం నీతి గల పార్టీ వైఎస్ఆర్సిపి పార్టీ అని వెల్లడించారు జగన్మో హన్ రెడ్డి ఆడిన మాట తప్పలేదని మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అన్ని చేశారని అయితే జగనన్న ఆరోగ్య సురక్ష జగనన్న సురక్ష లాంటి పథకాలు మేనిఫెస్టోలో లేవని అయినప్పటికీ ఆయన ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్నారని చెప్పారు ప్రతి గ్రామానికి వైద్య బృందాన్ని పంపి వైద్య సేవలను అందిస్తున్నట్టు వెల్లడించారు ఇటువంటి కార్యక్రమాలు ప్రపంచంలో ఎక్కడ కూడా జరగటం లేదన్నారు ప్రభుత్వ అధికారులను మన ఇళ్లకు పంపి మన సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెల్లడి చారు తాను పనిచేస్తేనే ఓటు వేయమని దమ్ముగా చెప్పిన నాయకుడు ఎవరూ లేరని ఆ విధంగా చెప్పిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు ఆయనను ఆశీర్వదించి రానున్న ఎన్నికల్లో గెలిపించుకుంటే సంక్షేమ అభివృద్ధి రాష్ట్రంలో అమలు జరుగుతాయని చెప్పారు జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యతను ప్రజలు తమ భుజస్కాంధాలపై ఉంచుకోవాలన్నారు కార్యక్రమం లో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు మేలు చేసే జగనన్న సురక్ష

తెనాలి మేజర్ న్యూస్ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని తెనాలి పురపాలక సంఘ కమిషనర్ శ్రీ మేడికొండ జశ్వంత్ రావు గారుఅన్నారు. స్థానిక రావి రవీం ద్రనాథ్ నగర్‌లోని చంద్రబాబునాయుడుకాల నీ స్పెషల్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలఆవరణ యందు జగనన్నఆరోగ్యసురక్ష కార్యక్రమం ఈ రోజు నిర్వహించడం జరిగినది. ఈ శిబిరంలో డాక్టర్ వి.దేవికావాణి,డాక్టర్ సిహెచ్ గాయత్రీదేవి, డాక్టర్ వి.మోనిక, డాక్టర్ టి.భార్గవి,డాక్టర్ వి.మ



హిత పాల్గొనగా,జనరల్ ఓపి. 92 మంది, ఆర్థోపెడిక్ ఓ పి. 22 మంది, సైకియాట్రిక్స్ 20 ఓపి మంది, అప్తమాలజి ఓపి 45 మందిని పరీక్షిం చడంజరిగినది. ఈ కార్యక్రమము నకు మున్సిపల్ 23వ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి తోకా శిరీషగారు, వైఎస్ఆర్ సిపివార్డు ప్రెసిడెంట్ డాక్టర్ గోదే సుబ్రహ్మణ్యం, ఏ యంఒ సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, వంగల పున్నారెడ్డి ,ఐసిడిఎస్ సూపర్వైజర్ కొడాలిసౌ జన్య శ్రీ,ఆరోగ్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిస్టర్ నివేదిత జయంతి



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: స్వామి వివేకానంద శిష్యురాలు సిస్టర్ నివేదిత 156 వ జయంతి కార్యక్రమం శ్రీ రామకృష్ణ సేవాసమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షాహినా, మెట్టు గోవిందరెడ్డి సోదరి నివేదిత చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఐర్లాండ్ దేశములో పుట్టి, స్వామి వివేకానంద బోధనలకు ఆకర్షితురాలై, భారతదేశము వచ్చి, తన జీవితము మొత్తమును బాలికల విద్యకోసం త్యాగం చేసిన మాతృమూర్తి సిస్టర్ నివేదిత అని కొనియాడారు. నేటి బాలికలు ఆమెను ఆదర్శంగా తీసుకొని నవభారత నిర్మాణమునకు నాంది పలకాలని కోరారు. ఈ కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయులు, శ్రీ రామకృష్ణాసేవా సమితి సభ్యులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నేడు గుంటూరులో నూర్ భాషా ముస్లిం ఆత్మీయ సదస్సు

(మొదటి పేజీ తరువాయి)

సదుపాయాల కల్పనకు తీసుకోవాల్సిన చర్యల పై ఇంజనీరింగ్ మరియు ప్రజారోగ్య అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నలి లిగుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడులి గారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్ మీరావలి,నగర పాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు మరియు నూర్ భాషా ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పీర్ మహమ్మద్,ఐక్య వేదిక ఇతర నాయకులు జాన్ సైదా,డాక్టర్ మస్తానమ్మ, పెదబాబు,షేక్ ఆరిఫ్,షేక్ బాజీ సైదా,షేక్ మస్తాన్,షేక్ నాగూర్,షేక్ ఆదం షఫీ,షేక్ షణ్ణుబాయి,షేక్ కమల్,గుంటూరు జిల్లా వర్ఫ్ బోర్డ్ వైస్ ప్రెసిడెంట్ స్టార్ మస్తాన్, వైయస్సార్సీపి నాయకులు,ఇతర ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## వాల్మీకి జీవితాన్న ఆదర్శంగా తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహర్షి వాల్మీకి జయంతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాల్మీకి పూర్వ జీవితాన్ని ప్రస్తావిస్తూ అడవిలో వెళ్ళే బాటసారులను సంహరించి వారి వద్ద వున్న విలువైన వస్తువులను అపహరించి తన కుటుంబాన్ని పోషించుకునేవారన్నారు. అనంతరం వారి జీవితంలో జరిగిన ఒక ఘటన తరువాత పశ్చాతాపం చెంది మహర్షి అయ్యారన్నారు. వాల్మీకి మహర్షి సంస్కృతంలో వ్రాసిన మొట్టమొదటి రామాయణ కావ్యం కుటుంబ వ్యవస్థకు ఆదర్శ కావ్యం అయిందన్నారు. ఈ కావ్యం వల్ల కుటుంబ వ్యవస్థ గొప్పతనం గురించి తెలుస్తుందన్నారు. ఇప్పటి కుటుంబ వ్యవస్థకు ఇది చాలా అవసరమని అన్నారు. కుటుంబ వ్యవస్థ చిన్నదైపోతున్న నేటి తరుణంలో ఏడాదికి ఒకమారు వాల్మీకి జయంతిని నిర్వహించుకోవడం వల్ల ఆ గొప్ప మహర్షి జీవిత సత్యాలు గుర్తు చేసుకోవడం జరుగుతుందన్నారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణ కావ్యాన్ని కవియిత్రి మొల్ల తెలుగులో చక్కగా అనువదించారని తెలిపారు. వాల్మీకి మహర్షి జీవితం నేటి తరానికి గొప్ప స్ఫూర్తినిస్తుందన్నారు. సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థ ఎలా వుండాలి, కష్టాలు కలిగినపుడు ఎలా జీవనాన్ని గడపాలి అనే అంశాలు వాల్మీకి మహర్షి రచించిన రామాయణ కావ్యం వల్ల తెలుస్తుందన్నారు. రామాయణ మహా కావ్యంలోని అంశాలను విద్యార్థులకు చిన్న చిన్న పుస్తకాలుగా రచించి అందించగలిగితే పురాణ ఇతిహాసం తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ మండేపూడి పురుషోత్తం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో లైబ్రేరియన్ గా విధులు నిర్వహిస్తున్న నాగమణి , ఆంధ్ర ప్రదేశ్ అరె– కాటిక కాటిక వెల్ఫేర్ డెవలోప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కే. శివరాం బాబాజీ మహర్షి వాల్మీకి సంస్కృతంలో రచించిన రామాయణ మహాకావ్యం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే. చంద్ర శేఖర రావు, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ మధుసూధన రావు, పంచాయితే రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఎస్.ఈ బ్రహ్మయ్య, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్స్ భిక్షాలు, భవానీ, శారద రాణి, బీసీ హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, జిల్లా అధికారులు, కలక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

భూముల సేకరణ, ఎంపీఎఫ్సీ గోడౌన్లకు స్థలాల కేటాయింపు, వ్యవసాయం, పశుసంవర్ధక శాఖ, డైరీ డెవలప్మెంట్, మిలెట్స్ ప్రమోషన్, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం, ఉపాధి హామీ పథకం పనులు, స్వామిత్వ, జగనన్నకు చెబుదాం అంశాలకు సంబంధించి జిల్లాల వారీగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్.జవహర్ రెడ్డి సమీక్ష నిర్వహించి సూచనలు అందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి తో కలసి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో మాట్లాడుతూ నవంబర్ రెండవ వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లను ప్రారంభించే అవకాశం వున్నందున గోడౌన్ల నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మొదటి విడతలో 29 మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లకు గాను 24 గోడౌన్ల నిర్మాణం పూర్తి అయిందని తెలుపుతూ , మిగిలిన 5 గోడౌన్ల నిర్మాణ పనులు వివిధ దశల్లో వుందన్నారు. ఆలాగే రెండవ విడతలో లక్ష్యంగా పెట్టుకున్న 29 గోడౌన్ల నిర్మాణాలకు అవసరమైన స్థలాలకు 25 స్థలాలను గుర్తించడం జరిగిందని మిగిలిన 4 గోడౌన్ల నిర్మాణాలకు అవసరమైన స్థలాలను త్వరలో గుర్తించి పనులు ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. పాల ఉత్పత్తిని పెంచేందుకు పాడి రైతులకు రోజువారి ఖర్చులకు స్వల్పకాలిక రుణాలు, పాడి గేదేల కొనుగోలు దీర్ఘకాలిక రుణాలు మంజూరుకు జిల్లాకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా మండలాలు వారీగా లక్ష్యాలు కేటాయించటం జరిగిందన్నారు. ఇప్పటికే నిర్దేశించిన లక్ష్యాల మేరకు పాడి రైతులను గుర్తించి రుణాలకు దరఖాస్తులు చేయించటం జరిగిందని, సహకార బ్యాంకు ద్వారా రుణాల మంజూరుకు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్రశేఖర రావు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్ఈ బ్రహ్మయ్య, సిపిఓ శేషశ్రీ , జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, పశుసంవర్ధకశాఖ జేడీఏ జెపీ వెంకటేశ్వర్లు, జిల్లా సహకార శాఖ అధికారి వీరాచారి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్. ఈ సురేష్ , ల్యాండ్ అండ్ సర్వే శాఖ ఏ.డి నాగ శేషు , పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ విజయ రత్నం పాల్గొన్నారు.

# కారులో తరలిస్తున్న 77 కేజీల గంజాయి స్వాధీనం

- ఇద్దరు నిందితుల అరెస్ట్
- కేసు వివరాలు వెల్లడించిన
- ఎస్ ఈ బీ అడిషనల్ సూపరింటెండెంట్ డీఎన్ మహేష్, సీఐ మారయ్య బాబు

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** కారులో అక్రమంగా తరలిస్తున్న 77 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్ ఈ బీ సీఐ మారయ్య బాబు తెలిపారు. మంగళగిరి –తాడేపల్లి కార్పొరేషన్ పరిధి నవులూరు లోని ఎస్ ఈ బీ కార్యాలయం ఆవరణలో ఎస్ ఈ బీ అడిషనల్ సూపరింటెండెంట్ డీఎన్ మహేష్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఎస్ఈబీ హెడ్ క్వార్టర్స్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.మహేశ్వరరాజు, గుంటూరు ఎస్ ఈ బీ అడిషనల్ సూపరింటెండెంట్ డీఎన్ మహేష్ పర్యవేక్షణలో శనివారం తన సిబ్బందితో కాజ



టోల్ గేట్ వద్ద వాహన తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. అదే సమయంలో డీఎల్ 8 సీబీ వీ 0900 నెంబరు కలిగిన కారును ఆపి తనిఖీ చేయగా 77 కేజీల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. విశాఖ జిల్లా అంగనంపూడి వద్ద నుంచి బెంగుళూరుకు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన సోహైల్ పాషా, ఇమ్రాన్ అహ్మద్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణాకు కారకుడైన బెంగుళూరు కు చెందిన ముహమ్మద్ సూఫీయల్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఈ బీ సీఐ మారయ్య బాబు తెలిపారు.

# జిల్లాను అగ్రభాగాలను నిలుపుదాం

**గుంటూరు, జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కేంద్ర ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు చేయడానికి, పర్యవేక్షించ డానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (DISHA) ఏర్పాటు చేయడం జరిగిందని రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి తెలిపారు. శనివారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశం మందిరంలో రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (DISHA) సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, శాసన మండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం పాల్గొన్నారు. సమావేశంలో అజెండా అంశాలైన ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్, ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన, నేషనల్ హైవేస్, నాగరవాటికల ఏర్పాటు, ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన, 15వ ఆర్థిక సంఘం నిధులు, సంసాద్ ఆదర్శ్ గ్రామ్ యోజన, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ పై సమీక్షించి సూచనలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీలు (DISHA) అన్ని జిల్లాల్లో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖచే ఏర్పాటు చేయబడినాయని, ప్రతి




ఒక్కటి సంబంధిత పార్లమెంటు సభ్యుల అధ్యక్షతన నిర్వహించబడ తాయన్నారు. ఈ దిశా కమిటీలు 76 కేంద్ర పథకాలు, కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయడం ద్వారా జిల్లాలను అన్ని స్థాయిలలో అగ్రపథంలో నిలపడానికి కృషి చేసేందుకు ప్రతి మూడు మాసముల కొకసారి సమావేశమవుతాయన్నారు. 76 పథకాల అమలులో దేశంలో మన రాష్ట్రం ఎక్కడ వుంది , మన జిల్లా ఏ స్థానంలో వుందో పరిశీలించి జిల్లాను అగ్రపథంలో నిలిపేలా అధికారులు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా అందరూ కృషి చేయాలని, పథకాల అమలులో ఏమైనా సమస్యలు వుంటే తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ల వద్ద ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నర్సరీ లు ఏర్పాటు చేయాలని, అమృత్ సరోవర్ పథకం క్రింద చెరువులు బాగుచేసి ప్లాంటేషన్ పనులు చేపట్టాలన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం ద్వారా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు అవకాశం వుందన్నారు. తెనాలి పట్టణంలో నగరవాటిక నిర్మాణానికి 9.8 ఎకరాలను గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన క్రింద జిల్లాలో 2020–21 లో రూ.3152 లక్షలతో 44.88 కి. మీ మేర ఏడు రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని , అందులో నాలుగు రోడ్ల పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన మూడు రోడ్ల నిర్మాణ పనులు పురోగతిలో వున్నాయన్నారు. ఇప్పటి వరకు రూ.1755.28 లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. అలాగే 2022–24 ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన III క్రింద 23.576 కి.మీ మేర రూ. 2046.22 లక్షలలో చేపట్టనున్న నాలుగు రోడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా అనుమతులు మంజూరు అయ్యాయని, రాష్ట్ర ప్రభుత్వం నుండి పరిపాలన అనుమతులు అందిన తదుపరి టెండర్ పిలవడం జరుగు తుందని పంచాయతీ రాజ్ ఇంజనీ రింగ్ ఎస్.ఈ బ్రహ్మయ్య తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి జిల్లాను దేశ స్థాయిలో మొదటి స్థానంలో నిలిపేలా జిల్లా యం త్రాంగం నిరంతరం కృషి చేయాలని కోరుతున్నానన్నారు. జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల అమలును జిల్లాలో చేపట్టిన విధంగానే కేంద్ర ప్రభుత్వం నిర్దేశించన 76 పథకాలు, కార్యక్ర మాలను జిల్లాలో సక్రమంగా అమలు చేయడం ద్వారా జిల్లాను అభివృద్ధి పథంలో పయనించేలా చర్యలు చేపట్టడం జరుగుతుం దన్నారు. సమావేశంలో జెడ్పీ సిఈఓ జే. మోహన్ రావు, డీఆర్డీఏ, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహరనాథ్, వెంకట నారాయణ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్.ఈ బ్రహ్మయ్య డీడీ సోషల్ వెల్ఫేర్ మధుసూధన రావు, జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు, డియం అండ్ హెచ్ డా. శ్రావణ బాబు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్.ఈ సురేశ్, సిపిఓ శేషశ్రీ, చేనేత జౌళి శాఖ ఏడి వనజ, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి సువార్త, బీసీ కార్పొరేషన్ ఈడి దుర్గాబాయి, సమగ్ర శిక్ష ఏపీడీ విజయలక్ష్మీ, ఎల్ డి ఎం మహిపాల్ రెడ్డి, నేషనల్ హైవే ఆథారిటీ అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు దారులకు నవంబర్ నుంచి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీపి కబురు తెలిపింది. రేషన్ కార్డులు ఉన్నవారికి కందిపప్పు పంపిణీ చేయానుంది. ఈ ఏడాది నవంబర్ నెల నుంచి క్రమం తప్పకుండా లబ్ధిదారులకు కిలో చొప్పున కందిపప్పు అందించనుందని తెలుస్తోంది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ 10 వేల టన్నుల కందిపప్పు కొనుగోలుకు హైదరాబాద్ అగ్రికల్చరల్ కో–ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్ (హాకా)కు ఆర్డర్ ఇచ్చినట్లు సమాచారం. అయితే హాకా దగ్గర కూడా తగినంత నిల్వలు లేకపోవడంతో

### లబ్ధిదారులలో హర్షం

7,200 టన్నుల సరఫరాకు ఇటీవలే ప్రభుత్వం అంగీకరారం తెలిపిందని తెలుస్తోంది. ఇందులో భాగంగా తొలి దశలో 3,660 టన్నులు, రెండో దశలో 3,540 టన్నులు అందించనున్నట్లు తెలుస్తోంది. వచ్చే నెల అవసరాల కోసం 2,300 టన్నుల సరఫరాకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే దేశవ్యాప్తంగా పప్పు ధాన్యాల కొరత ఏర్పడింది. దీంతో పప్పు ధాన్యాల రేట్లు విపరీతంగాపెరిగాయి. కందిపప్పుల నిల్వలు లేకపోవడంతో కందిపప్పు పంపిణీకి ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో కందిపప్పు రకాన్ని బట్టి రూ.150 నుంచి రూ.180 వరకు ఉంది. అయితే ప్రభుత్వం లబ్ధిదారులకు కిలో రూ.67 చొప్పున ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మిగిలిన రూ.70పైగానే సబ్సిడీగా ప్రభుత్వం భరించనుంది. వచ్చే ఏడాది జనవరి వరకు కిలో కందిపప్పు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఏపీ ప్రభుత్వం 50వేల టన్నుల కందిపప్పు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన సంగతి తెలిసిందే.

## కాస్త నీటిపారుదల గురించి ఆలోచించండి మంత్రి గారు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: "అయ్యా నోటిపారుదల మంత్రి గారు... కాస్త నీటిపారుదల గురించి ఆలోచించండి" రాష్ట్రంలో కరువు రాజ్యం మేలుతుంటే, రైతులు నీటి కొరకు ఎదురు చూస్తుంటే మీరు దుబాయ్ వెళ్లి తాగటానికి ఏ మందు బాగుంటదోనని అక్కడ బ్రాందీ షాపుల తిరగటం రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎద్దేవా చేశారు. శనివారం వారు కాలువలు పిచ్చి మొక్కలతో నిండిపోయి అక్టోబర్ నెలలో చుక్క నీరు లేకుండా ఉన్న పొలాలను పరిశీలించారు. మొత్తం ఎండిపోతున్నాయి. మీ అనాలోచిత చర్యల వల్ల రాష్ట్రం బీడు వాడుతుంది. గతంలో చంద్రబాబు ముందు చూపుతోటి హరిచంద్రపురం నుంచి నకిరేకల్ వరకు చేసిన ఎత్తిపోతల పథకం మీ అనాలోచితమైన చర్య తో ఆపడం వల్ల ఈ రోజున దాదాపుగా కుడికాలువ కింద 11 లక్షల ఎకరాలు బీడు వారుతున్నాయి. మీరు చంద్రబాబుని, లోకేష్ని, పవన్ కళ్యాణ్ ను విమర్శిం చడం ఆపి రైతుల కష్టాలను చూసి సాగర కుడికాలువకు నీరు ఇచ్చే పనిలో ఉండాలని కోరుతున్నామన్నారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్ ని ఎడారిగా మార్చిన ఘనత, అప్పుల ఊబిలో దించిన ఘనత మీ వైసీపి ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటూరు రోడ్డులో వున్న సాగర్ మేజర్ కాలువలో దిగి తమ నిరసనను తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతువిభాగం కార్యదర్శి కోమటినేని శ్రీనివాస రావు, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కంబాల వెంకటేశ్వర రావు, పట్టణ కమిటీ కార్యదర్శి నూర్ బాషా జానీబాబు, ఉపాధ్యక్షులు శిఖా కొండలరావు, ఆదం సాహెబ్, మండల రైతు విభాగం అధ్యక్షుడు బండారుపల్లి నరసింహారావు, పట్టణ రైతు విభాగం అధ్యక్షులు పీలా సాంబశివరావు, ఉపాధ్యక్షుడు ఆళ్ల సీతారామయ్య, ఆరేపల్లి పెదబాబు, కలుమూరి సుబ్బారావు, పరిమి నాగేశ్వరరావు, కబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సినిమాలను బతికించండి:సినీ దర్శకుడు దిలీప్ రాజా



తెనాలిటౌన్,మేజర్ న్యూస్ : మన సినిమాలను మనమే చనిపోయేలా చేస్తున్నామని సినీ దర్శకుడు,మా-ఏపి వ్యవస్థాపకుడు దిలీప్ రాజా వాపోయారు.అందుకే సినిమాలను థియేటర్లకు వెళ్లి చూసి సినిమాలను బతికించాల్సిందిగా ఆయన ప్రేక్షకులను కోరారు.స్తానిక మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అరచేతిలో సినిమా ఆనందం సెల్ ఫోన్లు ద్వారా దొరుకుతుంటే సినిమా థియేటర్లకు వెళ్ళే ప్రేక్షకుల సంఖ్య గణనీయంగా తగ్గి%శీ%దని ఆయన విశ్లేశించారు.కుర్రాళ్లను మినహాయిస్తే కుటుంబ సభ్యులను వెంటపెట్టుకుని థియేటర్లకు వచ్చి సినిమాలు చూసేవారి సంఖ్య అధిక శాతం కనుమరుగు అవుతున్నారని దిలీప్ రాజా అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇరవైమంది ప్రేక్షకులతో సినిమాను ప్రదర్శిస్తే కరెంటు చార్జీలు కూడా రావడం లేదని ఆయన పేర్కొన్నారు.పెద్ద హీరోల సినిమాలను ఆయా హీరోల అభిమానులు బతికిస్తున్నారని అన్నారు.ఒకప్పుడు వెయ్యి రోజులు ఒకే థియేటర్లో ప్రదర్శించిన సినిమాలు ఉన్నాయని ప్రస్తుతం వారం రోజులు సినిమా ప్రదర్శనకు వుంటే ఆయా నిర్మాతలు పోయిన జన్మలో చేసుకున్న అదృష్టమేనని ఆయన వ్యాఖ్యానించారు.చివరకు ఓటీటి వాళ్ళు కూడా చిన్న సినిమాలను తీసుకోడానికి నిరాకరిస్తున్నారని దిలీప్ రాజా ఆరోపించారు.కథ, కథనం, ప్రేక్షకుల ఆదరణ మాత్రమే సినిమాలను పాన్ ఇండియా స్థాయికి ప్రేక్షకులు పంపిస్తారు కాబట్టి తీసిన ప్రతి సినిమాకు పాన్ ఇండియా బ్రాండింగ్ చేయడం తగదని ఆయన సూచించారు.అలా కొందరు నిర్మాతలు ప్రచారం చేసుకోవడం ఆత్మ వంచన మాత్రమేనని ఆయన చెప్పారు.తెలుగు రాష్ట్రాల్లో సినిమా పరిశ్రమ అభివృద్ధికి గ్యారెంటీనే లేదని ఆయన విమర్శించారు. విలేకరుల సమావేశంలో నటులు మిలటరీ ప్రసాద్,అమీర్ చౌదరి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి : నేతాజీ



పెదకాకాని మేజర్ న్యూస్ : ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలు ప్రభుత్వం చిత్తశుద్ధితో వెంటనే పరిష్క రించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వై నేతాజీ డిమాండ్ చేశారు కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసిపి ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమ య్యాయని ఆయన ఆరోపించారు ప్రభుత్వాల అసమర్థతను వివరిస్తూ ప్రజలను చైతన్యపరిచి నవంబర్ 15వ తేదీన విజయవాడలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు నేతాజీ తెలిపారు శనివారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రచార బేరి ప్రచార కార్యక్రమం పెదకాకానిలోని స్వర్ణ పూరి కాలనీలో జరిగింది ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ కాలనీలో సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది ప్రజా సమస్యలపై నవంబర్ 15 వరకు మండలంలో ప్రచార బేరి ప్రచార కార్యక్రమం కరపత్రాలు పంపిణీ గ్రూప్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు నేతాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ రామారావు రాబర్ట్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంస్కరణలతో పేదల బతుకుల తలరాతలు మార్చిన దేవుడు జగన్ : కిలారి వెంకట రోశయ్య



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : సంస్కరణలతో పేద ప్రజల బ్రతుకుల తలరాతలు మార్చిన దేవుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య పేర్కొన్నారు. పొన్నూరు నియోజకవర్గ స్థాయిలో చేబ్రోలు మండలం వడ్లమూడి లో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంపై అవగాహన సదస్సు శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన పొన్నూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ పేదల ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడం ద్వారా జీవన ప్రమాణాలు మరింతగా పెరుగు తాయన్నారు. సభలో గుంటూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ నిరుపేద వర్గాల ప్రజలకు అండగా జగనన్న పాలన సాగుతుందన్నారు.రీజినల్ కోఆర్డినేటర్ శాసన మండల సభ్యులు మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ అందరికీ మేలు చేయాలని కూడా సంకల్పం ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో నడుస్తుం దన్నారు. రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి మాట్లాడు తూ మన ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచిని విస్తృత ప్రచా రం చేయమన్నారు. సదస్సులో నియోజవర్గంలో ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం : కిలారి వెంకట రోశయ్య



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి కృష్ణ గార్డెన్స్ లో శుక్రవారం సాయంత్రం ముఖ్య మంత్రి సహాయ నిధులు చెక్కుల పంపిణీ నిర్వహించారు. అనారో గ్యపరంగా చికిత్స పొందిన క్షతగాత్రులకు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పొన్నూరు నియోజకవర్గ మునకు చెందిన భవనం నాగేంద్రమ్మకు రూ 90 వేలు, కాకుమాను లక్ష్మి రూ 55 వేలు, షేక్ ముజీరన్ 1,30,000 రూపాయల చెక్కులను రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య , వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు చేతుల మీదుగా పంపిణీ చేశారు . కార్యక్రమంలో స్టేట్ మైనార్టీ కమిషన్ సభ్యులు షేక్ సైపుల్ల, స్టేట్ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ దాసరి నారాయణరావు, పొన్నూరు ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరావు, జి డి సి ఎం ఎస్ డైరెక్టర్ కుర్రపాములు, జిల్లా వ్యవసాయ శాఖ డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, పొన్నూరు పట్టణ జేసిఎస్ కన్వీనర్ అమీరినేని సాంబశివరావు, నియోజకవర్గంలోని వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో నూర్ భాషాలకు సముచిత స్థానం కల్పించాలి : కేసిన శంకర్రావు



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది నూరు భాష కులస్తులు ఉన్నారని, వారికి చట్టసభల్లో సముచిత స్థానం కల్పించాలని ఆంధ్ర రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకర్రావు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఏపీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దూదికులను ఓటు బ్యాంకు కులంగా చూడకుండా, విద్యా,రాజకీయ పరంగా అభివృద్ధి చెందేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా డెల్టా అధ్యక్షుడు కోటి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడు తూ ఆదివారం గుంటూరు ముస్లిం కాలేజీలో జరిగే దూదేకుల సింహగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, బీసీలుగా ఇది అందరి బాధ్యతని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నియోజ కవర్గం లోని బీరు సంఘాల నాయకులు, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్‌లో ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాలు ఏర్పాటు : ఈఆర్ఓ హరిహరనాథ్



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : రాష్ట్ర ఎన్నికల నిబంధన మేరకు ప్రస్తుతం ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేశామని, ఓటర్లు తమ ఓటు జాబితాలో ఉన్నది లేనిది చూసుకోవాలని నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారి హరిహరనాథ్ తెలిపారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి స్థానిక తహసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ అధ్యక్షత వహించారు. ఓటర్ల జాబితా పై వచ్చే నెల నవంబర్ 4, 5 తేదీలతో పాటు డిసెంబర్ 2,3 తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు .అభ్యంతరాలు, క్లెయిమ్స్ స్వీకరిస్తామన్నారు. అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీ నాయకులు ఈఆర్వోలకు అందజేయాలని ఆయన సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నయూమ్ అహ్మద్ తో పాటు ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ ఫణికుమార్ సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ సాబ్.. మీరు సూపర్

నరసరావుపేట మేజర్ న్యూస్

పల్నాడు జిల్లాలో కలెక్టర్ శివశంకర్ లోతేటి చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు రాష్ట్రానికే ఆదర్శం గా నిలుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులకు నూరు శాతం అందించడానికి నిరంతరం అధికారులతో సమీక్షలు చేస్తూ బెస్ట్ కలెక్టర్ గా నిలిచారు. నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లాలో సంవత్సర కాల వ్యవధిలోని పాలనా విభాగాలైన కలెక్టర్ కార్యాలయ సముదాయాల రూపకల్పన చేశారు. ఇందులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచారు. పల్నాడు జిల్లాలో కలెక్టర్ లోతేటి శివ శంకర్ మార్క్ కనపడుతుంది.

**▸ ఏ డే విత్ కలెక్టర్**

ప్రతి శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో 9,10 వ తరగతుల్లో టాపర్స్ తో (విద్యార్థిని, విద్యార్థులతో) కలెక్టర్ వారి భవిష్యత్తు ప్రణాళిక పై ముఖా ముఖి.ఆసక్తికరమైన అంశాలతో ప్రశ్నలు అడగటం, విద్యార్థులతో సెల్ఫీలు దిగటంతో విద్యార్థుల్లో విద్యార్థిగా కలిసిపోతున్నారు.

**▸ నెల నెలా సాహిత్య మేళా**

ప్రతి నెల 3 వ శనివారం తెలుగు భాష, సాహిత్య సమాలోచన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతి నెల తెలుగు కవుల గురించి, వారు రచించిన పుస్తకాలు, సమాజానికి ఇచ్చిన సందేశం గురించి వివరిస్తున్నారు.

**▸ కాఫీ విత్ క్లాప్ మిత్ర**

ప్రతి శుక్రవారం గ్రామోదయం/ నగరోదయంలో భాగంగా గ్రామంలో పారిశుధ్య కార్మికులతో కలిసి కాఫీ త్రాగి వారిని సత్కరిస్తున్నారు, వారి సమస్యలను పరిష్కరిస్తూ కార్మికులలో కార్మికుడిగా మెలిగిపోతున్నారు.

**▸ రైతుకు వందనం**

జిల్లాలో అధిక దిగుబడి సాధించిన, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ అధిక లాభాలు గణించిన రైతులకు ప్రతి సోమవారం సత్కరిస్తున్నారు. వారిచే స్వయంగా పంట విధానాలను వివరిస్తూ రైతుల్లో రైతుగా కలిసిపోయారు.

**▸ నవోదయం**

ప్రతి నెల 14 వ తేదిన ఎస్సీ, ఎస్టీ ప్రజల అభ్యున్నతి కై వారికి విద్యా, ఉద్యోగ, ఉపాధి, సాధికారిత కల్పిస్తూ సామాజిక చైతన్యాన్ని ముందుకు తీసుకెళుతున్నారు.

**▸ గ్రామోదయం/నగరోదయం**

ప్రతి శుక్రవారం జిల్లాలోని ఏదైనా గ్రామం/నగరం సందర్శన. ఏళ్ళ తరబడి పెరుకుపోయిన సమస్యలను గుర్తించి వాటి పై సత్వర పరిష్కారంకై చర్యలు తీసుకుంటున్నారు.

**▸ మిషన్ శోభాకృత్**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిరుపయోగంగా ఉన్న వస్తువులను సేకరించి బహిరంగ వేలం ద్వారా విక్రయించి వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానా లో జమచేస్తున్నారు.

**▸ జిజ్ఞాస**

ప్రతి సోమవారం ఆచార వ్యవహారాలు, చారిత్రిక నేపద్యాలు, సంస్కృతి లోని మూలాలను విశదీకరిస్తున్నారు

**▸ కలెక్టర్ ట్రోఫీ**

గ్రామం నుండి జిల్లా స్థాయి వరుకు ప్రభుత్వ ఉద్యోగులందరికీ క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి "కలెక్టర్ ట్రోఫీ" పేరుతో బహుమతుల ప్రధానం చేస్తున్నారు.

**▸ భవిత**

జిల్లాలోని పదవ తరగతి పాసైన విద్యార్థులకు వారి భవిష్యత్తు ప్రణాళిక పై మార్గనిర్దేశం చేస్తున్నారు.

**▸ పల్నాడు వర్మి – పొలానికి బలిమి**

ప్రతి పంచాయితికి ఆదాయం సమకూర్చేల మరియు రైతులకు పంట సాగులో లబ్ది చేకూరేల సహజ పద్ధతి లో కంపోస్ట్ ఎరువు తయారీ, బ్రాండ్ తో విక్రయం చేస్తున్నారు.

**▸ స్పందన – ఉచిత భోజనం**

ప్రతి సోమవారం సుదూర ప్రాంతల నుండి స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నారు.

**▸ బడి నిద్ర/పల్లె నిద్ర**

ప్రతి గురువారం రాత్రి పాఠశాల ఆవరణలో /గ్రామ సచివాల యంలో రాత్రి బస చేసి ప్రజల సమస్యల పై ప్రజలలో ముఖా ముఖి చర్చ చేస్తున్నారు.

**▸ బడి బాట (బడికి పోదాం– బాగుపడదాం)**

నెలలో ఒక రోజు బడి మానేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదం డ్రులతో మాట్లాడి వారిని తిరిగి బడికి వచ్చె దిశగా మార్చే కార్యక్రమం చేస్తున్నారు.

**▸ కోటప్పకొండ జలవిహార్**

కోటప్పకొండలో నిరుపయోగంగా ఉన్న చెరువును గుర్తించి వాటిలో ప్రఖ్యాతమైన బోట్లను తీసుకొచ్చి "జలవిహార్" పేరు తో పర్యాటక రంగం అభివృద్ధి దిశగా అడుగులు వేశారు.

**▸ కొండవీడు అడ్వెంచర్స్**

పర్యాటక రంగం అభివృద్ధి దిశగా ప్రత్యేక ప్యాకేజితో రాత్రి బస, ట్రెక్కింగ్, రాక్ క్లైమ్బింగ్, యోగా వంటి వినూత్న కార్యక్రమా లతో "కొండవీడు అడ్వెంచర్స్" ఏర్పాటు చేసారు.

**▸ ISO 9001:2015**

క్రొత్తగా ఏర్పడిన జిల్లాలో తొలిసారిగా ISO 9001:2015 అక్రిడిటేషన్ సాధించిన జిల్లాగా పల్నాడు జిల్లా మాత్రమే.

**▸ నిక్షయ మిత్ర**

జిల్లాలోని టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించి జిల్లా అధికారులు, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులతో చర్చించి ప్రతి ఒక్కరు ఒక టి బి వ్యాధిగ్రస్తును దత్తత తీసుకొని వారికి పౌష్టికాహార పంపిణీ (ప్రతి నెల) చేస్తున్నారు.

**▸ 1000 మీటర్ల జాతీయ జెండా ర్యాలీ**

ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా మన దేశ ఔన్నత్యన్ని చాటే విధంగా నరసరావుపేటలోని ఎస్ ఎస్ ఎన్ కాలేజి నుండి డి ఎస్ ఏ స్టేడియం వరుకు 1000 మీటర్ల జాతీయ జెండాని 10,000 మంది లో ఊరేగింపు చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**▸ ఆజాదీకా అమృత్ మహోత్సవ్ పైలాన్**

100 మీ. పొడవైన జాతీయ జెండా, పైలాన్ (ఆజాదీకా అమృత్ మహోత్సవ్ పైలాన్) గుంటూరు– నరసరావుపేట– వినుకొండ రహదారిలో ఏర్పాటు చేసారు.

**▸ పల్నాడు జిల్లా ఆవిర్భావ స్మారక చిహ్నం**

జిల్లా ఏర్పాటై సంవత్సరం అయిన సందర్భంగా స్మారక చిహ్నం ఏర్పాటు చేయటం జరిగింది. దీనిలో మన జాతీయ చిహ్నం ఏర్పాటు చేయటం చేయటం జరిగింది దీనిలో మన జాతీయ చిహ్నం– నాలుగు సింహాలు, రాష్ట్ర చిహ్నం–పూర్ణకుంభం, రాష్ట్ర వృక్షం–వేపచెట్టు, రాష్ట్ర పక్షి–రామ చిలుక రాష్ట్ర ఫలం– మామిడి, రాష్ట్ర పుష్పం–మల్లెపువ్వు ఉన్నాయి. మన రాష్ట్ర గీతం అయిన మా తెలుగు తల్లి మల్లెపూదండ ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు మరియు సాయంత్రం 5:30 నుండి 6:30 వరకు ఆలపించడం జరుగుతుంది. అదేవిధంగా జిల్లా ఏర్పడిన తర్వాత అన్ని శాఖల మొదటి అధికారులతో బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది.

**▸ కలెక్టరేట్ ప్రాంగణం సుందరీకరణ**

జిల్లా ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా కలెక్టరేట్ గేటు వద్ద నాయకురాలు నాగమ్మ, పలనాటి బ్రహ్మనాయుడు, మిరప, పత్తి, నాగార్జునసాగర్, కోటప్పకొండ, కొండవీడు కోట, అమరావతి బౌద్ధ స్తూపం, పులి, జింక వంటి అందమైన పెయింటింగ్స్ వేయించారు.

**▸ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాల్యం కుటుంబం విద్యాభ్యాసం ఉద్యోగం భారతదేశం జాతి నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర దళిత చైతన్యంలో అంబేద్కర్ పాత్ర బుద్ధిజం నిర్యాణం రచనలు కొటేషన్లతో ఎగ్జిబిషన్ ఏర్పాటు.

**▸ ఆజాదీకా అమృత మహోత్సవ్ ఎగ్జిబిషన్**

ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భారత స్వాతంత్ర సంగ్రామ చరిత్రను కళ్ళకు కట్టేలా ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు ఐదు బ్లాకులతో ఏర్పాటు. బెల్లా ఫ్రీడం పిల్లర్ ఆఫ్ పెట్రాటిజం, ఫీడ్ బ్యాక్ బోర్డ్ ఏర్పాటు చేసారు.

**▸ తెలుగు భాషా దినోత్సవం**

తెలుగు భాష ఖ్యాతిని చాటి చెప్పేలా తెలుగు భాష మూలాలు తెలుగు నెలలు తెలుగు సంఖ్యలు సంవత్సరాలు, కవులు, సామెతలు, ప్రక్రియలు, సాహిత్యంపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.

**▸ ఉగాది**

తెలుగు వస్త్రధారణ గ్రామీణ క్రీడలు వంటలు దినపత్రికలు పంచాంగం మొదలైన అంశాలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు.

**▸ ఫొటోగ్రఫీ దినోత్సవం**

ఆగస్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ ఫోటోగ్రాఫర్లు తీసిన ఫోటోలు మరియు కెమెరాలు (వీడియో ఫోటో కెమెరాలు) ప్రదర్శన చేసారు

**▸ జిల్లా అధికారులకు క్విజ్ పోటీలు**

ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా అధికారులకు పనిలో ఒత్తిడి తగ్గించే దిశగా క్విజ్ కార్యక్రమం నిర్వహణ.

**▸ టెన్త్ క్లాస్ టాపర్ల కు అభినందన కార్యక్రమం**

జిల్లాలో 550 పైగా మార్కులు సాధించిన పదవ తరగతి టాపర్లకు అభినందన కార్యక్రమం.

**▸ చేనేత కార్మికులకు ప్రోత్సాహం**

చేనేత రంగాన్ని ప్రోత్సహించే దిశగా గ్రామం నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు ప్రతినెలా మొదటి సోమవారం చేనేత వస్త్రధారణ.

**▸ కలెక్టర్స్ డే ఉత్సవాలు**

ఏప్రిల్ 4 ,2022 కొత్తగా జిల్లా ఏర్పడిన సందర్భంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 4వ తారీఖున కలెక్టర్స్ డే సంబరాలు.

**▸ పల్నాడు జిల్లా లోగో ఆవిష్కరణ**

పల్నాడు జిల్లా ఖ్యాతిని గుర్తుచేసేలా జిల్లాలోగో ఆవిష్కరణ చేసారు.

**▸ పల్నాడు జిల్లా విశిష్టతపై పాట**

పల్నాడు జిల్లా ప్రాముఖ్యత, విశిష్టత, గొప్పతనంపై పాట రాయటం వాటిని రికార్డు చేయటం జరిగింది.

**▸ బంగారు తల్లిలిలి :– (బాలిక ఆరోగ్యం ప్రగతి మార్గం)**

జిల్లాలో 12 నుండి 19 సంవత్సరాలు వయస్సు కలిగి రక్తహీనతతో (అనీమియా) బాధపడుతున్న బాలికలను గుర్తించి వారిలో రక్తహీనత తగ్గించే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది. (2023ఆగస్ట్ నుండి 2025 ఆగస్ట వరకు) రెండు సంవత్సరాలకు గాను "అనీమియా ప్రోగ్రెస్‌కార్డు"ను ప్రతి బాలికకు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమం ద్వార ప్రతి బాలికను ప్రతి నెల రక్త పరీక్ష చేసి, ప్రోగ్రెస్‌ని గుర్తుంచి కార్డులో నమోదు చేసి గత నెలలో ఉన్న పాయింట్లతో పోల్చటం జరుగుతుంది.ఐరన్ సమృద్ధిగాగల ఆహారాన్ని తీసుకోమని బాలికల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయు లకు సూచనలు ఇవ్వటం జరిగింది.

# వైభవంగా దేవీ భాగవత ప్రవచనాలు



గుంటూరు కల్చరల్,మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికాపై శనివారం ప్రముఖ సాహితీవేత్త యం.వి. సత్యవతి శ్రీ దేవీ భాగవతంపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది.తొలుత ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమ్మవారు రాక్షసులను సంహరించిన విధానం,పలు పురాణ కథలను,అమ్మవారి మయావిభూతి పరమర్షి అయిన నారదుడిని కూడా ఎలో మోహింపచేసిందో, శతాక్షి వృత్తాంతం,దుర్గా మాస వృత్తాంతం తదితర ఆధ్యాత్మిక అంశాలపై భగవత్ భక్తులకు యం.వి. సత్యవతి సవివరంగా తెలిపారు.

# ఘనంగా మల్లికార్జునరావు జన్మదిన వేడుకలు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇమ్మడి లీలా మల్లికార్జునరావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. నాజ్ సెంటర్ లోని మాజీ మంత్రి మాకినేని పెద్ద రత్తయ్య పార్టీ కార్యాలయంలో ఆయన కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాకినేని పెద్ద రత్తయ్య తో పాటు పత్తిపాడు నియోజక వర్గం ఇంచార్జ్ బుర్ల రామాంజనేయులు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ నాయకులు బురదగుంట వెంకట్రావు, జొన్నలగడ్డ గ్రామ పార్టీ నాయకులు గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐదుగురుపై కేసు నమోదు



తెనాలిక్రైమ్, మేజర్ న్యూస్ : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలుంటాయని తాలూకా ఎస్ఐ చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రూరల్ మండలంలోని జగడిగుంటపాలెం, చినపరిమి డొంక ప్రదేశాల్లో బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఐదుగురుని శనివారం అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



మాచర్ల, మేజర్ న్యూస్: మహకవి వాల్మీకి, సోదరి నివేదిత జయంతి వేడుకలు శనివారం మాచర్ల పట్టణంలోని ఒబిసి మహిళా మండలి కార్యాలయంలో అధ్యక్షురాలు గంజర్ల లక్ష్మీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామాయణం రచించిన మహకవి వాల్మీకి తరతరాలకు చెరగని వెలుతురువుతారనే దానికి వాల్మీకి మహా రుషి జీవితం మనకు ఆదర్శమన్నారు. నేడు ఆ మహకవి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రాష్ట్ర అధ్యక్షులు పోతుల వెంకటేశ్వర్లు,జై భీమ్ రాష్ట్ర కార్యదర్శి యరసాని బక్రయ్య, మహిళా మండలి సభ్యులు రమాదేవి, ఆశ, భవాని, కృష్ణకుమారి, సుకన్య, విజయ, రాఘవ,మున్నా, వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆజాద్ కి అమృత మహోత్సవమునకు వెళుతున్న దుగ్గిరాల మండల బిజెపి నాయకులు



దుగ్గిరాల మేజర్ న్యూస్ : ఆజాద్ కి అమృత మహోత్సవంలో పాల్గొనేందుకు దుగ్గిరాల మండల గ్రామాల నుండి మట్టిని సేకరించి ఢిల్లీ నగరమునకు వెళ్లడం జరుగుతుందని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి చుందూరు ఉమామహేశ్వర. రావు శనివారం తెలిపారు. మన దేశం మన భూమిలో భాగంగా ఢిల్లీ నగరంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అమృత వనానికి దేశవ్యాప్తంగా ప్రతి గ్రామం నుండి మట్టిని సేకరిస్తున్నట్లు తెలిపారు .అమృత వనానికి దుగ్గిరాల మండలం నుండి మట్టిని తీసుకుని వెళ్లడం జరుగుతుందని చుందూరు ఉమ తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. కృష్ణ ,చెంచయ్య ,శివ నాగేశ్వరరావు, యల్లేశ్వరరావు శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

# పెదవడ్లపూడి హై లెవెల్ ఛానల్‌లో తూటి కాడ, గుర్రపు డెక్కను తొలగిస్తున్న క్రేన్

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో పెదవడ్లపూడి హై లెవెల్ చానల్లో పేరుకు పోయిన. కాడ గుర్రపు డెక్క తొలగింపు పనులు గత రెండు రోజులుగా కొనసాగుతున్నాయి ఛానల్లో నీటి ప్రవాహమునకు అవరోధంగా మారడంతో ఖరీఫ్ సాగుకు నీరందట రైతులు పడుతున్న అవస్థలు గుర్తించిన దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఛానల్లో అడ్డుగా ఏర్పడిన తూటాకు గుర్రపు డెక్క తొలగింపు శ్రీకారం చుట్టారు ఛానల్లో నీరు పారుదల లేక అవస్థలు



పడుతున్న రైతన్నల పరిస్థితులు తెలుసుకొని శ్రవారాల్లో తూటికాడను తొలగించారు నంబూరు రోడ్డు వరకు సుమారు నాలుగు కిలోమీ టర్ల మేర తొలగింపు తొలగించారు ముందుకు వచ్చిన నారా లోకేష్ రైతన్నలు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శివ నాగ మల్లేశ్వరరావు తోటకూర సీతారామ య్య లంక శ్రీను టి వెంకటేశ్వరరావు వి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు అందక పంట ఎండిపోతున్న పొలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : ప్రభుత్వ వైఫల్యంతో పంట పొలాలకు సాగు నీరు అందక పొన్నూరు మండలం వల్లభారావు పాలెం, పెద పాలెం గ్రామాల్లోని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టిన రైతుల కంట కన్నీళ్లు మిగులుతున్నాయి. పొన్నూరు మండలంలో సాగునీరు అందక ఎండిపోతున్న ఉల్లిపాయలను శనివారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే, సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ టిడిపి రైతు నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సంద ర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడు తూ వైకాపా ప్రభుత్వం పేరులోనే రైతు శ్రామిక కాంగ్రెస్ పార్టీ తప్ప రైతులకు చేసింది ఏమి లేదన్నారు. సాగునీరు కూడా ఇవ్వలేని పరిస్థితి లో ఈ... వైకాపా ప్రభుత్వం ఉందని ఆయన విమర్శిం చారు. గోదావరి నీటిని పట్టిసీమ ద్వారా క్రిష్ణ నదికి తీసుకువచ్చి రైతులకి నీరు ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు దే అన్నారు .అయితే రైతుల నడ్డి విరుస్తుంది ఈ వైకాపా ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. వరి పంటకు సకాలంలో నీరు అందించలేక పోవటంతో.. అవి ఇని గింజ పాలు పోసుకునే పరిస్థితి లో లేక ఎండు పోతున్నాయి. మిర్చి పంట రైతుల్లో కంట కన్నీరే మిగులుతుందన్నారు. ఇప్పటి వరకు కూడా ప్రతి రైతు ప్రతి ఎకరాకు 30 వేల నుంచి 40 వేల వరకు పెట్టుబడి పెట్టారు. నీరు అందక పోతే మేము అంతా తీవ్ర అప్పుల పాలు అవల్సిందే అని రైతులు కన్నీరు పెట్టుకున్నారు. నీటిపారుదల శాఖ మంత్రి అయినటువంటి అంబటి రాంబాబు ప్రతిపక్ష నాయకులు ఎవరేమన్నా వెంటనే మైకులు ముందుకు వచ్చి మాట్లాడుతారు. మరి రైతులకు నీరు అందించే విషయంలో ఎందుకు మాట్లాడటం లేదు సంక్రాంతి పండక్కి సంబరాలు మీరు ఒక్కరే చేసుకుంటే సరిపోదు సంబరాల రాంబాబు ప్రతి ఒక్క రైతు కూడా తన పంటను చూసి సంబరాలు చేసుకోవాలని చెప్పారు. అదే సంక్రాంతి అంటే, గుంటూరు జిల్లా లో ఎమ్మెల్యేగా గా గెలిచి నీటిపారుదల రాష్ట్ర శాఖ మంత్రిగా వున్న మీకు కనీసం ఈ... ప్రాంత రైతుల కన్నీళ్లు కూడా కనిపించటం లేదా... అని ఆయన ఎద్దేవా చేశారు కార్యక్రమంలో రైతు నాయకులు పాల్గొన్నారు.

# వెంకట రమణ కుటుంబసభ్యులను పరామర్శించిన ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : పట్టణంలోని 20వ వార్డులో నివాసం వుండే తెలుగుదేశం పార్టీ కార్యకర్త మట్టా వెంకటరమణ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు శనివారం వారి గృహనికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకటరమణ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ పరామర్శ కార్యక్రమంలో 20వ



వార్డు అధ్యక్షులు ఎమ్.ఎస్. ఎస్.గుప్తా, గంజి పోలయ్య, వార్డు ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని , చేవురి కృష్ణమూర్తి, రాచుమల్లు సూర్యరావు, కనమర్లపూడి రమేష్, రవి శంకర్, ఎస్ ఎమ్ ఉమర్, కంచర్ల బోల్లయ్య వున్నారు.

# ఈ-క్రాప్ ముసాయిదా జాబితా ప్రదర్శన : ఏవో సుగుణా బేగం



నూజెండ్ల మేజర్ న్యూస్ :మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో సామాజిక తనిఖీ కోసం ఈ-క్రాప్ ముసాయిదా జాబితాలను ప్రదర్శించటం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిణి షేక్ సుగుణా బేగం తెలిపారు. మండల కేంద్రమైన నూజెండ్ల ఆర్బీకే నందు ఏర్పాటు చేసిన ఈ-క్రాప్ నమోదు పై సామాజిక తనిఖీ కొరకు చేపట్టిన గ్రామ సభ లో ఏవో పాల్గొని మాట్లాడుతూ రైతులు జాబితాలను పరిశీలించుకోవాలని సూచించారు. వాటిల్లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే సవరణకు రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి లిఖితపూర్వకంగా తెలపాలని పేర్కొన్నారు. ఈ-క్రాప్ ఖరీఫ్ 2023 సీజన్ సవరణకు ఇది ఆఖరి అవకాశమని వివరించారు. తుది జాబితా ప్రదర్శన తరు వాత ఎటువంటి మార్పులు ఉండవని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ఎల్. ఎలీషా, గ్రామ వ్యవసాయ సహాయకులు జి.మౌనిక, గ్రామ స్థాయి వ్యవసాయ సలహా మండలి సభ్యులు, వాలింటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి గుంటూరు జిల్లా బాల, బాలికల హాకీ జిల్లా జట్ల ఎంపికలు పూర్తి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో అండర్-19 బాల, బాలికల హాకీ జిల్లా జట్ల ఎంపికలు నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరిగాయి. ఈ కార్యక్రమానికి చేబ్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల వ్యాయామ అధ్యాపకులు వై. పెద్దబ్బాయి పరిశీలకులుగా వ్యవహరించారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెలలో జరిగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి 67వ స్కూల్ గేమ్స్ పోటీలలో పాల్గొంటారని వై.పెద్దబ్బా యి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కే. శ్రీనివాసరావు, తోక సోమనాధ్, కె.వెంకట్రావు, ఫిజికల్ డైరెక్టర్స్ గంపా శ్రీను, పి.శివరామకృష్ణ, లాకు పిచ్చయ్య, బి.అనిల్ దత్తా నాయక్, సిహెచ్.వి.నాగరాజు, వీరచంద్ర, భాస్కర రావు పాల్గొన్నారు. ఎంపికైన జట్ల వివరాలను వారు వెల్లడించారు.

బాలుర జట్టు : ఎ. బాల యేసు, యమ్. రుషి, ఎం.శివ దుర్గా గణేష్, కె. రాహుల్, సయ్యద్ షాహిద్ అహ్మద్, షేక్. సుభా ని, కె.ఉత్తేజ్, ఎం.శరత్ చంద్ర, జె ప్రవీణ్ కుమార్, కె. రాకేష్, పి. వెంకటేష్, పి. తేజ్ ప్రణీత్, బి. లక్ష్మి ప్రకాష్, కె.విజయ చోళుడు, డి. మధు మోహన్, షేక్. నజీర్, బి. వికాస్, ఎస్. దత్త సాయి.

స్టాండ్ బైలు : షేక్. సమీర్, షేక్. సర్దార్, జి. అరుణ్.

బాలికల జట్టు : బి. పావని సాయి, ఎన్. రమ్య, టి.స్రవంతి, సి.హెచ్. లాస్య, పి. శివ బిందు, కె శివ నాగ అంజలి, యమ్.నీలిమ, జె.తనుశ్రీ, చట్టు జ్ఞాన శ్రీ అర్చన, వి.అఖిల, షేక్ ఆసిఫా, ఎ.హారిక, కె. వెంకట త్రివేణి, టి. జయ లక్ష్మి, జి.కీర్తన, కె. మోహన లక్ష్మి, యమ్.వజ్ర వైడూర్య, డి. స్వరూప.

స్టాండ్ బైలు : బి. అఖిల, కె. లక్ష్మి భవాని.

# బిజెపి ఆధ్వర్యంలో నా దేశం నా మట్టి

తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని అమరావతి లోని బిజెపి ఆధ్వర్యంలో నా దేశం నా మట్టి అనే కార్యక్రమాన్ని బిజెపి పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు శనివారం తుళ్లూరు ఆంజనేయ స్వామి దేవాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా కార్యదర్శి మార్త నరేంద్ర బాబు మాట్లాడుతూ భారత ప్రధాని శ్ నరేంద్ర మోడీ భారత పార్లమెంట్ లో అమృత వనం ఏర్పాటు లో భాగంగా భారత దేశంలో ని ప్రతి గ్రామం నుండి గుప్పెడు మెట్టిని సేకరించి దానిని కలశం లో నింపి దేవాలయం లో పూజలు చేసి ఢిల్లీలో ని పార్లమెంటు కు చేర్చి పార్లమెంటు లో ఈ కలశాలలోని మట్టిని చల్లి అమృత వనం ఏర్పాటు చేయాలని దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని



నిర్వహిస్తున్నట్లు తెలిపారు భారత దేశం లోని ప్రతి గ్రామం ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని సంకల్పంతో ప్రదాని నరేంద్ర మోడీ పిలువు మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి పురంధీశ్వరి మరియు గుంటూరు జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర మరియు తుళ్ళూరు మండల బిజెపి కార్యకర్తల సహకారంతో ఈ కార్యక్ర మం నిర్వహించామన్నారు. రాష్ట్రం లోని ఈ కలశాలన్ని రేపు ఉదయం 8. గం .. లకు విజయవాడ నుండి ప్రత్యేక రైలులో బయలు దేరి 30-10-2023 నడిల్లీ కి చేరుకుంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమం లొ బి జె పి తాడికొండ నియోజకవర్గ కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య 'తుళ్ళూరు మండల బిజె పి అధ్యక్షులు శ్రీ నీరుకొండ లక్ష్మీనారాయణ బిజె పి మండల ప్రధాన కార్యదర్శి శ్రీ జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు బిజె పి సీనియర్ నాయకులు శ్రీ తొండెపు రామశివ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# రామాయణ గ్రంథకర్త మహాకవి వాల్మీకి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ నందు రామాయణ గ్రంద కర్త మహాకవి వాల్మీకి జయంతి వేడుకలు యార్డ్ చైర్మన్ పెండెం బాబురావు అధ్యక్షతన జరిగాయి. తొలుత వాల్మీకి చిత్రపటానికి వారు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం బాబురావు మాట్లాడు తూ... వాల్మీకి మహాకవి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యార్డ్ సిబ్బంది, హమాలిస్ పాల్గొన్నారు. వాల్మీకుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి: వాల్మీకులు కొన్ని ప్రాంతాల్లో ఎస్టీలుగా మరికొన్ని ప్రాంతాల్లో బీసీలుగా ఉన్నారని, వీరు అన్నీ ప్రాంతాల్లో ఎస్టీ లుగా చలామణి అయ్యేలా ప్రభుత్వం దృష్టి సారించాలని జై భీమ్ భారత్ పార్టీ(జేబీపీ) పల్నాడు జిల్లా, న్యాయవాది అధ్యక్షుడు జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

వాల్మీకి జయంతి సందర్భంగా శనివారం సత్తెనపల్లి వాల్మీకి నగర్ లో జరిగిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. రాయలసీమ ప్రాంతం లో వీరిని ఎస్టీ లుగా ఉన్నారని, కోస్తా ఆంధ్రాలో బీసీ లని దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యపై తగు నిర్ణయం తీసుకొని పరిష్కరించాలని ఆయన సూచించారు. అదేవిధంగా వాల్మీకీ జయంతి రోజున ప్రభుత్వం సెలవు ప్రకటించాలని ఆయన కోరారు. వివాహ శుభకార్యాల సమయంలో వారు ఇబ్బంది పడకుండా వారుండే ప్రాంతాల్లో సామాజిక భవనాలు నిర్మించాలని ఆయన పేర్కొన్నారు. దీర్ఘకాలిక సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఆయన వాల్మీకి మహర్షి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ నేపధ్యంలో నిర్వహించిన అన్న సంతర్పన లో ఆయన, పార్టీ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాంతగి సుధాకర్ రావు, నాయకులు జొన్నలగడ్డ రాజేష్, మహంకాళి వెంకట్రావ్, కొరబండి రాబర్ట్, డేవిడ్, మాలపాటి దేవరాజ్, దాసరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: రక్తదానం అంటే ప్రాణదానంతో సమానం అని పలువురు పోలీస్ అధికారులు కొనియాడారు. గుంటూరు జిల్లా లో కొన్ని రోజులుగా జరుగుతున్న పోలీసు అమరవీరుల సంస్మరణ ఉత్సవాల్లో భాగంగా ఉచిత మెడికల్ క్యాంపు మరియు రక్తదాన శిబిరాన్ని శనివారం నిర్వహించారు. లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ మరియు గుంటూరు గవర్నమెంట్ ఆసుపత్రి డాక్టర్లు బృందం, హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు అధికారుల ఆద్వర్యంలో స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ మైదానంలో ఏర్పాటు చేసి మెగా వైద్య శిబిరం నందు ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా పోలీసులు చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా క్రైమ్




అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, ఎఆర్ అదనపు ఎస్పీ కే కోటేశ్వరరావు రక్తదానం చేసిన వారిని అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా రక్త దానం చెయ్యండి, చేపించండి ప్రాణాపాయ స్థితిలో వున్నవారికి ప్రాణం పొయ్యండి అని క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివా సరావు, ఎఆర్ అదనపు ఎస్పీ కే కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన వారిని జిల్లా ఎఆర్ అదనపు ఎస్పీ స్వయంగా అభినందించి పళ్ళు, ఫ్రూట్ జ్యూస్ ను అందజేసి, వారికి సర్టి ఫికెట్ లు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డి ఎస్ పి చంద్ర శేఖర్ రావు, డాక్టర్ ఫణి రాజు, కో ఆర్డినేటర్ రత్న కిషోర్, ఆర్ ఐలు థామస్ రెడ్డి, రాజారావు, రమేష్ కృష్ణన్, రాఘవయ్య, ఆర్ ఎస్ ఐలు, గవర్నమెంట్ డాక్టర్లు, ఆసుపత్రి వైద్యులు నర్సులు పాల్గొన్నారు.

# చర్చి నిర్మాణానికి 'రాజవర్ధన్" ఆర్థిక సహాయం



తుళ్లూరు మేజర్ న్యూస్ : తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామంలో నిర్మిస్తున్న చర్చి నిర్మాణానికి టిడిపి నేత తాడికొండ నియోజకవర్గ నాయకులు తోకల రాజ వర్ధన్ రావు ఆర్థిక సహాయాన్ని అందజేశారు తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామంలో చర్చి నిర్వహిస్తున్న పాస్టర్ జాన్ పాల్ నూతన చర్చ్ కు 100 లీటర్ల పెయింట్స్ ను మాజీ ఎమ్మెల్సీ డా. రాయపాటి శ్రీనివాసరావు చేతుల మీదగా అందజేసి నట్లు తెలిపారు ఈ సందర్భంగా రాజ వర్ధన్ మాట్లాడుతూ వైసిపి కుట్ర లో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను అరెస్టు చేయటం జరిగిందన్నారు ఇది చాలా అత్యంత దుర్మార్గమైన చర్య గా ఆయన భావించారు త్వరగా ఆయన విడుదల కావాలని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించాలని చర్చిలో ప్రత్యేకంగా ప్రార్ధనలు నిర్వహించాలని పాస్టర్ ని కోరారు అదేవిధంగా మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ వర్ధన్ మంచి మనసు న్న వ్యక్తి అని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ తన వంతు సహకారాలు అందిస్తాడని అన్నారు అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయటం పైచాచికత్వంగా ఉందని తెలిపారు త్వరలో ఆయన కడిగిన ముత్యముల తిరిగి వస్తారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గ తుళ్లూరు మండలం నాయకులు జొన్నలగడ్డ శంకరరావు, ఘంటా సతీష్, కంతేటి నరహరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని బోయ కాలనీ లో వాల్మీకి విగ్రహానికి బీసీ సంఘ నాయకులు పిక్కిలి రత్తయ్య ఆధ్వర్యంలో పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ... పక్షి దుఖం చూసి జాలువారిన శ్లోకంతో బోయవాడైన మహాకవి వాల్మీకి గా రూపు దాల్చి అద్భుతమైన రామాయణ మహా కావ్యాన్ని లికించి అందరి గుండెల్లో చిర స్థాయి గా నిలిచిపోయారన్నారు. వాల్మీకి సంస్కృత బాషకు ఆదికవిగా పేరుగాంచి అందరి మన్ననలు పొందరన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిక్కిలి శివ, కంటూ వెంకట రామయ్య, చి%శీ%కా అంకమ్మ రావు, మల్ల వెంకటేశ్వర్లు, ప్రత్తిపాటి హరికృష్ణ, పిక్కిలి రాజేష్, షేక్ చిన్న షరీఫ్, విప్పర్ల కొండలు, పిక్కలి రత్తయ్య, దుగ్గినేని జగన్నాదం, పిల్లికతుపుల నాగేశ్వరరావు, గొట్టం వెంకటేష్, గుంటూరు గోవిందు, పిక్కలి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

మాచర్ల, మేజర్ న్యూస్ : మహా కవి వాల్మీకి, సోదరి నివేదిత జయంతి వేడు కలు శనివారం మాచర్ల పట్టణంలోని ఓబిసి మహిళా మండలి కార్యాల యం లో అధ్యక్షురాలు గంజర్ల లక్ష్మీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామాయణం రచించిన మహాకవి వాల్మీకి తరతరాలకు చెరగని వెలుతుర



వుతారనే దానికి వాల్మీకి మహా రుషి జీవితం మనకు ఆదర్శమన్నారు. నేడు ఆ మహాకవి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రాష్ట్ర అధ్యక్షులు పోతుల వెంకటేశ్వర్లు,జై భీమ్ రాష్ట్ర కార్యదర్శి యరసాని జక్రయ్య, మహిళా మండలి సభ్యులు రమాదేవి,ఆశ, భవాని, కృష్ణకుమారి, సుకన్య, విజయ, రాఘవ, మున్నా, వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బెయిల్ రాలేదని మనస్థాపంతో టిడిపి అభిమాని మృతి

నూజెండ్ల మేజర్ న్యూస్: మండలంలోని మూర్తిజపురం గ్రామానికి టీడీపీ అభిమాని శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆవుల మంద వెంకటేశ్వర్లు (45) టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో కార్యకర్తగా కొనసాగుతున్నాడు. చంద్రబాబుకు బెయిల్ రాలేదని,రాజమండ్రి సెంట్రల్ జైలు నందు మాజీ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు అనారోగ్యంతో బాధపడుతుండడం పై టీవీలలో వస్తున్న వార్తలను చూస్తూ తీవ్ర మనస్థాపంతో అస్వస్థతకు గురై ఒక్కసారిగా కుప్పకూలడంతో వెంకటేశ్వర్లు ను కుటుంబ సభ్యులు వినుకొండ పట్టణంలోని ఒక ప్రైవేట్ వైద్య శాలకు తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు అప్పటికే వెంకటేశ్వర్లు మృతి చెందినట్లు తెలిపారు. భార్య ఇరువురి కుమారులు కలరు. వెంకటేశ్వర్లు మృతి వార్తతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఆంధ్ర మెడికల్ కాలేజ్ శతాబ్ది వేడుకలలో పాల్గొన్న మంత్రి రజిని



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : ఆంధ్ర మెడికల్ కాలేజ్ ఏర్పడి వందేళ్లు పూర్తి అయిన సందర్భంగా కాకినాడలో జరుగుతున్న శతాబ్ది వేడుకలలో శనివారం వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఇందులో భాగంగా 20 కోట్లతో నిర్మించిన క్లినికల్, బయోమెడికల్ రీసెర్చ్ సెంటర్ ను, పలు పైలాన్ లను ఉపరాష్ట్రపతి జగదీప్ దనకర్, గవర్నర్ యస్.అబ్దుల్ నజీర్, తో పాటు మంత్రి రజిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సౌడ నాయక్ కు నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజేంద్రప్రసాద్



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : పట్టణంలోని 35 వవార్డ్ లో నివాసం వుండే మాజీ మున్సిపల్ చైర్మన్ బాణావత్ స్వామి నాయక్ తండ్రి బాణావత్ సౌడ నాయక్ శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వీరి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, మాజీ సొసైటీ చైర్మన్ తోట బ్రహ్మ స్వాములు వున్నారు.

## తూనికలు కొలతల అధికారుల ఆకస్మిక దాడులు



నాదెండ్ల, మేజర్ న్యూస్ : మండలంలోని పలు ప్రాంతాలలో శనివారం తూనికలు కొలతల శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. దుఖాణలకు వెళ్లి ముద్రలేని కాటాలను గుర్తించారు. రెండు షాపులపై కేసు నమోదు చేశారు. అలాగే ఎరువులు పురుగు మందుల షాపులలో తనిఖీ చేసి మూడు షాపులపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆ శాఖ నరసరావుపేట ఇన్స్పెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ డిప్యూటీ కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ గుంటూరు వారి ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెరుగుతుంది : కౌన్సిలర్ సురేంద్ర



తెనాలిటౌన్, మేజర్ న్యూస్ : స్థానిక ఐతానగర్ లోని జయప్రకాష్ నగర్ వద్ద జివిఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ఒకటవ వార్డు కౌన్సిలర్ గెడ్డేటి సురేంద్ర, 39వ వార్డు కౌన్సిలర్ గెడ్డేటి ఝాన్సీవాణి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సురేంద్ర వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీ రక దారుఢ్యం పెంపొందు తుందని తెలిపారు. పట్టణ యువతను క్రీడల్లో ప్రోత్స హించేందుకు ఇటువంటి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించే వారికి బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. 39వ వార్డు కౌన్సిలర్ గెడ్డేటి ఝాన్సీవాణి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి మంచిపేరు తెచ్చుకో వాలని సూచించారు. ప్రతిభావంతులైన క్రీడాకారుల ను ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులకు ఉందన్నారు. కార్యక్రమంలో చావలి మురళీకృష్ణ, నాలాది ప్రభాకర్, దాసరి రమేష్, మట్లపూడి రాజేశ్వరరావు, అమృతలూరి ప్రకాష్,అమృతరాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో అన్నదాన కార్యక్రమం



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: వేముల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేముల మణికుమార్ జయంతి సందర్భంగా మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేముల సుబ్బారావు, మణికుమార్, కిరణ్ కుమార్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు అన్నదానం చేయటం అభినందనీయమని ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టరు ఉధయబాను అన్నారు. పేదలు ఉండే ప్రభుత్వ వైద్యశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వేముల మాధవిని అభినందించారు. ఈ సందర్భంగా వేముల మాధవి మాట్లాడుతూ గత 3 సంవత్సరాలుగా విద్యా, వైద్యపరంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ తుమ్మేపల్లి సాంబశివరావు, వాసవీ క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు, జర్నలిస్టు సంఘ సీనియర్. నాయకులు గాడిపర్తి శ్రీనివాసరావు, ఉప్పుతోళ్ళ రమేష్, బాలబోయిన పాపారావు, పఠాన్ ఖాన్, ఆది విష్ణుయాదవ్, పి కిరణ్, పల్నాడు జాని, బి.చంద్రారెడ్డి, క్రిష్ణ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవంలో పాల్గొన్న జాన్ సైదా



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : దసరా నవరాత్రుల సందర్భముగా జై భవాని భక్త బృందం ఆధ్వర్యంలో చిలకలూరిపేట పట్టణములోని గడియార స్థంభం సెంటర్లో శనివారం నిర్వహించిన శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవములో జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అమ్మ వారి ఊరేగింపు కార్యక్రమంలో జాన్ సైదా పాల్గొన్నారు. తొలుత కమిటీ సభ్యులు జాన్ సైదా ని మేళతాలలతో స్వాగతం పలికి పూలమాలతో, దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జాన్ సైదా మాట్లాడు తూ దసరా నవరాత్రులు ఘనంగా నిర్వహించారన్నారు. తొమ్మిది రోజులు పాటు అంగరంగ వైభోగం గా నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. రానున్న రోజుల్లో జరిగే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమానికి తన సహకారం ఉంటుందన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజల కోసం ప్రవేశపెట్టిన ట్రస్ట్ జ్ఞానేశ్వర ఫౌండేషన్ నియోజకవర్గ ప్రజలకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి అండగా ఉండేందుకు ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం దైవ కార్యక్రమాలు నియోజకవర్గంలో ఎప్పుడు మెండుగానే నా చిన్ననాటి నుండి ఈ గడియార స్తంభం సెంటర్ దసరా ఉత్సవాలకు పందులు వేసి తొమ్మిది రోజులు నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం అభినందించదగ్గ విషయం శ్రీరామనవమి వచ్చిందంటే ఈ మార్కెట్ ప్రాంతం సౌత్ రా సెంటర్ కోమల విలాస్ సెంటర్ మొత్తం భద్రాచలంలో ఎలా అయితే శ్రీరామనవమి పండుగ నిర్వహిస్తారో అదేవిధంగా నేల తాళాల తోటి మంగళ వాయిద్యాలతో శ్రీరామనవమి శ్రీరాముని కళ్యాణం ఈ పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నారని వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అదేవిధంగా వినాయక చవితి పండుగను ప్రాంతంలో పట్టణంలో నీ పరిసర ప్రాంతాల్లో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ఎంతో గొప్పగా నిర్వహిస్తారని వారందరికీ కూడా పేరుపేరునా ఆ కమిటీల వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, మున్సిపల్ కౌన్సిల్ మాజీ ప్రతిపక్ష నాయకులు నాయుడు వాసు, కీర్తి చెంచు, ఎం వి రత్నారెడ్డి, మానుకొండ శేషిరెడ్డి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణహాని ఉందంటూ చంద్రబాబు రాసిన లేఖపై చర్యలేవి? : ప్రత్తిపాటి



నాదెండ్ల మేజర్ న్యూస్ : జైల్లో ప్రాణహాని ఉందంటూ తెదేపా అధినేత, మాజీ సీఎం చంద్రబాబు రాసిన లేఖపై కనీస చర్యలు ఏవని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. చిలకలూరిపేట 13, 14 వార్డుల పరిధిలోని మద్దినగర్‌లో శనివారం నిర్వహించిన బాబుతో నేను, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. ఒకవైపు ఏ తప్పు చేయని వ్యక్తిని అక్రమంగా అరెస్టు చేసి 50 రోజులుగా జైల్లో పెట్టి వేధిస్తున్నారు. మరోవైపు ఆయన భద్రతపై అనుమానాలు, ఆందోళనల్ని బేఖాతరు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు లేఖపై హడావుడిగా ప్రెస్‌మీట్ పెట్టిన జైలు అధికారులు అసలు ప్రశ్నలకు సమాధానాలు ఎందుకు దాటవేశారని? ప్రశ్నించారు. చంద్రబాబును జైల్లోకి తీసుకుని వెళ్తున్న దృశ్యాలు ఎవరు తీశారు? ఎలా బయటకు వచ్చాయి? తన ప్రాణహాని ఉందంటూ చంద్రబాబు రాసిన లేఖలో ప్రధానంగా పేర్కొన్న బెదిరింపు లేఖను ఉత్తిదే అంటూ ఎలా కొట్టి వేస్తున్నారు? పోలీసులు, జైలు అధికారులు కూడా ఈ ప్రభుత్వంతో కుమ్మక్కై చంద్రబాబును చంపాలని చూస్తున్నారా? అని ప్రత్తిపాటి సందేహం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం, ఈ అధికారుల తీరు చూస్తుంటే మా అనుమానాలన్నీ మరింత బలపడుతున్నాయి. జైల్లోనే ఆయనకు ప్రాణహాని తలపెట్టాలని చూస్తున్నారు. తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు లేవనెత్తిన అభ్యంతరాలు, ఆందోళన్నింటినీ కొట్టిపడేస్తున్న జైళ్లశాఖ డీఐజీ రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన బంధువు, పైగా చంద్రబాబు అరెస్టుకు కొద్దిరోజుల ముందే ఆయన్ను అక్కడకు బదిలీ చేశారని పేర్కొన్నారు. జైల్లో కూడా కొంత మంది ప్రమాదకర వ్యక్తులు ఉన్నారని మా అనుమానం. న్యాయస్థానం వీటన్నింటిపై తక్షణం జ్యుడీషియల్ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు చస్తారంటూ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్న అధికార పార్టీ ఎంపీ గోరంట్ల మాధవ్, ఆ తరహా వ్యక్తులు అందరిపై వెంటనే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు షేక్ కరీముల్లా , క్లస్టర్ ఇంచార్జ్ షేక్ కరిముల్లా (ముల్లా), యూనిట్ ఇంచార్జ్ బీడింగ్ కరిముల్లా ,13 వ వార్డు అధ్యక్షులు షేక్ రహీమ్ పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిగ్ హెల్ప్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ అందజేత




మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు సిద్ధమవుతున్న 60 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మరియు రీజనింగ్‌లో శిక్షణ కొరకు శిక్షకుని అందించినట్లు ప్రాజెక్టు డైరెక్టర్ తాటి భాస్కరబాబు తెలియజేశారు .గత సంవత్సరములో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన ఎస్కే సమీరా, జి ప్రవల్లికలకు ఐదు వేల రూపాయలు ,ఆరు నుండి తొమ్మిది తరగతులలో ప్రథమ ద్వితీయ ఫలితాలు పొందిన విద్యార్థులకు 4వేల రూపాయలు మెరిట్ స్కాలర్షిప్ గా అందించడం పట్ల బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఎస్ కే షకీనా ప్రాజెక్టు వ్యవస్థాపకులు ఎస్.కె చాంద్ పాషా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల హెచ్ఎం ఎం రామారావు, ఉపాధ్యాయులు డేవిడ్ విల్సన్, ఎస్ కే ఆయేషా, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు అక్రమార్కులకు చెంపపెట్టు

వినుకొండ మేజర్ న్యూస్: అమెరికన్ బాప్టిస్ట్ ఫారిన్ మిషన్ సొసైటీ కు చెందిన ఆస్తులన్నీ కర్టిస్ దొర పేరు మీదనే ఉన్నాయని ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆస్తుల పరిరక్షణ కమిటీ మరియు ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్ట్ చర్చి అభివృద్ధి కమిటీ సంఘ సభ్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు. స్థానిక ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్ట్ చర్చి లో ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్ట్ చర్చి అభివృద్ధి కమిటీ మరియు పరిరక్షణ కమిటీ అధ్యక్షులు సురభి జోసెఫ్ కుమార్ మరియు బేతం శ్యాం ప్రసాద్ లు మాట్లాడుతూ పట్టణంలోని మిస్సమ్మ బంగళా ( జయప్రద బంగళా)3.14 సెంట్లు, ఏ.బీ.ఎమ్ స్కూల్ స్థలము మరియు హెల్త్ సెంటర్ స్థలము అన్నియు కూడా అమెరికన్ బాప్టిస్ట్ ఫారిన్ మిషన్ సొసైటీ కు చెందినవి. ఏ.బి. ఎఫ్.ఎం.ఎస్ పట్టణంలో ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్ట్ చర్చికి అనుబంధమై ఉందని తెలియజేశారు. ఇప్పటికీ కూడా సదరు ఆస్తులు రెవెన్యూ



రికార్డుల ప్రకారము ఏ.బి.ఎఫ్.ఎం.ఎస్ కర్టిస్ దొర పేరు మీదనే ఉన్నాయని అన్నారు. ఇటీవల కొంత మంది అక్రమ రిజిస్ట్రేషన్ దారులు తమకు చెందినవి అంటూ కోర్టును ఆశ్రయించగా సదరు కోర్టు ఏ.బి.ఎఫ్.ఎం.ఎస్ ఆస్తులు కర్టిస్ దొర పేరు మీదే ఉన్నాయని ఎటువంటి క్రయవిక్రయాలు జరగలేదని కోర్టుకు వెళ్లిన వారికి వ్యతిరేకంగా హైకోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. కనుక ఇవి అన్నియు ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్ట్ చర్చికి చెందినవి అన్నారు. ఇప్పటికీ కొంతమంది దళారులు పట్టణంలో గ్రూపులు గా తయారై అమాయక చిరు వ్యాపారులను మాయమాటలతో నమ్మించి ఫేక్ ఏబీఎఫ్ఎంఎస్ సంస్థల ద్వారా జీపీలు, అగ్రిమెం ట్లు ఇప్పిస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు. కావున ఇటువంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మోసాలకు గురి కావద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బేతం గాబ్రియేలు, పందుల ఫిలిప్, చాట్ల రామయ్య, గద్దల ప్రేమనాథ్ ప్రకాష్, పులిగుజ్జు ప్రసాద్, దారివేముల నాగ స్వామి, శిఖా ఆనంద్, గుంజరి ఆదాము, కూచిపూడి వినోద్, సంఘ పెద్దలు, చర్చి సభ్యులు పాల్గొన్నారు.

# జనసేనలో భారీ చేరికలు



వినుకొండ మేజర్ న్యూస్ : జనసేన పార్టీ కార్యాలయంలో కొంజేటి నాగశ్రీను ఆధ్వర్యంలో బొల్లాపల్లి మండలం సీతారామపురం తండాకి చెందిన 12 కుటుంబాలు అధికార పార్టీ వైసిపి నుంచి దాదాపు జనసేన తీర్థం పుచ్చు కున్నారు. పార్టీ సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలో చేరినట్టు తెలియజేశారు. పార్టీలో చేరిన వారికి జనసేన సీనియర్ నాయ కులు నాగ శ్రీను పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగ శ్రీను మాట్లాడుతూ ఎల్లవేళలా జన సేన పార్టీ అండగా ఉంటుందని పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు. వినుకొండ నియోజకవర్గం అధికార ప్రతినిధి అభిమన్యు మాట్లాడుతూ గ్రామ గ్రామాన జనసేన పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల్లోకి కలిసికట్టుగా తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో శావల్యాపురం మండల అధ్యక్షుడు అడపాల అనిల్ కుమార్, నూజెండ్ల మండల ఉపాధ్యక్షులు పసుపులేటి రజి బాబు, టౌన్ అధ్యక్షులు యూసఫ్ పటాన్, సీనియర్ నాయకుడు ఆశా మనోహర్, ప్రోగ్రాం కమిటీ యాదాల వెంకటేష్, తుమ్మ అనిల్, సైదా వలి,రోహన్ నాయక్, రమేష్, గనప రమేష్ తిరుమల, చిరంజీవి నాగరాజు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన బూత్ లెవల్ అధికారుల సమావేశం

చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోగల చిలకలూరిపేట రూరల్ మండలము మరియు పట్టనానికి సంబంధించిన బూత్ లెవల్ అధికారుల సమావేశం శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ఓటర్ల నమోదు అధికారి మోహన్ రావు మాట్లాడుతూ బూత స్థాయి అధికారులు ముసాయిదా జాబితా ప్రకారము ఓటరు జాబితాలు తనిఖీలు చేసుకోవాలన్నారు. ఇంకా ఇంటి నెంబర్లు ఉన్నట్లయితే వాటిని గుర్తించి ఓటర్ల నుండి సవరణ చేయటానికి ఫారం-8 దరఖాస్తును తీసుకోవాలన్నారు. ఒకే



ఇంటి నెంబరుతో 10 లేదా అంత కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్న వారిని గుర్తించి సవరణ చేసేందుకు ఓటర్ల నుండి ఫారం-8 దరఖాస్తును తీసుకోవాలని, ఈ నెల 27 నుండి డిసెంబర్ 9 వరకు వచ్చిన చేర్పులు, తొలగింపులు మరియు మార్పులకు సంబంధించిన దరఖాస్తులు డిసంబర్ 26 లోపు విచారణ చేసి ఆన్ లైనులో నమోదు చేయాలని కోరారు. అలాగే జనవరి 5న తుది జాబితా ప్రచురించబడుతుందని తెలిపారు. ఈ సమావేశములో తహశీల్దార్ జి.సుజాత, మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. గోవిందరావు, డిప్యూటీ తహసీల్దార్ యన్.రవి కుమార్, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజనర్ కె.సునీత, రెవిన్యూ సిబ్బంది, మునిసిపల్ కార్యాలయ సిబ్బంది, బూతు స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## చర్చిల నిర్మాణానికి నగదు అందజేసిన ఎమ్మెల్యే పిన్నెల్లి



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని పలు చర్చిల నిర్మాణానికి ప్రభుత్వ విప్ పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శనివారం పాస్టర్లుకు నగదును అందజేశారు. 16వ వార్డు పాస్టరు యాకోబ్ ఇంటి వద్ద చర్చి నిర్మాణానికి రూ 3 లక్షలు, 8వ వార్డులో పాస్టర్ డానియేలు ఇంటి వద్ద చర్చి నిర్మాణానికి రూ.9.37 లక్షల గ్రాంట్లు పాస్టర్లుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రార్ధనాలయాల నిర్మాణానికి తమ వంతు సహకారం ఎప్పుడు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, కమీషనర్ ఇవి రమణబాబు కౌన్సిలర్ మంద సంతోష్ పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన యడ్లపాడుపోలీసులు

చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :ల పోలీసులు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భం గా యడ్లపాడు పోలీస్‌స్టేషన్ సిబ్బంది రక్తదానం చేశారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరా వుపేటలో పోలీసులశాఖ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఐదుగురు సిబ్బంది పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ పి సురేష్‌కుమార్ వారిని అభినందించారు.



## దాసునాయన మఠంలో ప్రత్యేక పూజలు



నాదెండ్ల, మేజర్ న్యూస్ : మండలంలోని గణపవరంలో ఉన్న అచల దాసునాయన మఠంలో పౌర్ణమి సందర్భముగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం నుండే భజనలు, సంకీర్తనలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు నిర్వహించారు. అనంతరం 300 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మఠాధిపతి కాటారు దాసునాయన మాట్లాడుతూ ప్రతి నెల పౌర్ణమి రోజున ప్రత్యేక పూజా కార్యక్రమాలు వుంటాయని, గురువుల సత్కారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

## దాసునాయన మఠంలో ప్రత్యేక పూజలు



నాదెండ్ల, మేజర్ న్యూస్ : మండలంలోని గణపవరంలో ఉన్న అచల దాసునాయన మఠంలో పౌర్ణమి సందర్భముగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం నుండే భజనలు, సంకీర్తనలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు నిర్వహించారు. అనంతరం 300 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మఠాధిపతి కాటారు దాసునాయన మాట్లాడుతూ ప్రతి నెల పౌర్ణమి రోజున ప్రత్యేక పూజా కార్యక్రమాలు వుంటాయని, గురువుల సత్కారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన కొండవీడు ఊరుసు



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : మండలంలోని కొండవీడు గ్రామం కొండవీడు కొండపైన మెట్ల మార్గంలో వేంచేసి హజరత్ సయ్యద్ పీర్ పాఛవలి బాబా ఉరుసు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచే సుదూర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో దర్గాను చేరుకుని బాబావారిని దర్శించుకున్నారు. ముజావర్లు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ సౌకర్యాలను ఏర్పాటు చేశారు. రాత్రి 8 గంటలకు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బాబావారి గంథమహొత్సవం ప్రత్యేక అలంకరణలో ఉన్న అశ్వంపై ఊరేగింపు బయలుదేరింది. కోట, కొండవీడు గ్రామాల్లో పర్యటించి శనివారం తెల్లవారు జామున దర్గాకు చేరుకుంది. ముజావర్లు, కమిటీ సభ్యులు బాబావారికి దీపారాధన (ఫాతెహా) చేసి గంథం, ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాలను కమిటీ సభ్యులు మద్దినగర్ షేక్ బాజీ, షేక్ ఖాజ(బాజీషహీద్ బ్యాటరీవర్క్), అలాం అమానుల్లా, అబ్దుల్ దావత్, అబ్బుతాలిక్, బాష ఉరుసు కార్యక్రమ వివరాలను తెలిపారు.